**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24.12.2018.**

## నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాంబే కాలనిలో కార్డన్ అండ సెర్చ్

ది.24.12.2018న ఉదయం 4 గంటలకు వాంబేకాలనిలో పాత కేసులలో నిందితులు మరియు అనుమానితులు ఎ-బ్లాక్‌లో తిరుగుతున్నారు అనే సమాచారం మేరకు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు లా అండ్ ఆర్డర్ డిసిపి శ్రీ వెంకట అప్పలనాయుడు ఐపిఎస్ గారి ఆద్వర్యంతో ఎడిసిపి శ్రీ నవాచ్ జాని, ఏసిపి శ్రీమతి శ్రావణి గారి పర్యవేక్షణలో నున్న ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎమ్.వి.దుర్గా రావు, ఇబ్రహీపట్నం, భవానీపురం, వన్‌టౌన్, అజిత్‌సింగ్ నగర్ మరియు టాస్క్‌ఫోర్సు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్స్ మరియు ఎస్.ఐలు మరియు సుమారు 180 మంది సిబ్బందితో వాంబే కాలనీలోని బి-బ్లాక్‌లో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్డన్ అండ్ సెర్చ్‌లో ఈ రోజు తెల్లవారు జామున 4 గంటల నుండి 7 గంటల వరకు ఐరిస్‌నీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం సహాయంతో నిర్వహించిన సోదాలో 120 మంది పోలీస్ కానిస్టేబుల్స్ మరియు 60 మంది మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించడం వలన వాంబే కాలనీలో చెడు వ్యక్తులను, నేరస్తులను, క్రిమినల్స్‌ను ఇక్కడకు చేరకుండా ఇలాంటి కార్డన్ అండ్ సెర్చ్‌లు జరుగుతాయలని పండుగకు సందర్భంగా పాత నేరస్థులు వస్తారనే ఉద్దేశ్యంతో ఈ కార్డన్ అండ్ సెర్చ్‌ను నిర్వహించడం జరిగిందని. ఈ సోదాలో పాత నేరస్థులు 11 మందిని అదుపులోకి తీసుకొని విచారిచి వారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగుతుందని, వీరితో పాటుగా అనుమానితులను 85 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఎటువంటి రికార్డు లేని 11 వాహనాలను స్టేషన్ తీసుకొని చేక్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియ జేయడమైనది.

---xx---